# కరెంట్ అఫైర్స్

## అంతర్జాతీయం

**1.** అమెరికా స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఇటీవల ఏ రోజున నిర్వహించారు? (1776లో ఇదే రోజున బ్రిటన్ నుంచి అమెరికా స్వాతంత్ర్యం పొందింది. దేశ సైనిక శక్తిని చాటిచెప్పేలా భారీ కవాతుతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజా స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. 'అమెరికాకు వందనం' పేరుతో ప్రత్యేకంగా ప్రసంగించారు. మిలిటరీ శక్తికి తోడుగా త్వరలో అంతరిక్ష బలగాన్ని ప్రారంభిస్తామని ప్రకటించారు. గత 70 ఏళ్లలో వాషింగ్టన్‌లోని లింకన్ మెమోరియల్ వద్ద స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం చేసిన తొలి అధ్యక్షుడిగా నిలిచారు.)

1) జులై 2 2) జులై 4 3) జులై 6 4) జులై 8

**2.** భారతీయ ఐటీ నిపుణులకు ప్రయోజనం చేకూర్చే గ్రీన్ కార్డు బిల్లును అమెరికా ప్రతినిధుల సభ (హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్) ఎన్ని ఓట్ల ఆధిక్యంతో ఆమోదించింది? (అమెరికాలో శాశ్వత నివాసం, ఉద్యోగ వసతికి అనుమతించే గ్రీన్ కార్డుల మంజూరుపై ఉన్న 7% పరిమితిని ఎత్తివేసేందుకు ఉద్దేశించిన ఈ బిల్లును ఫెయిర్‌నెస్ ఫర్ హైస్కిల్డ్ ఇమ్మిగ్రెంట్స్ యాక్ట్ 2019 లేదా హెచ్ఆర్ 1044గా పిలుస్తున్నారు.)

1) 365-65 2) 375-55 3) 385-45 4) 395-35

**3.** ఏ సంవత్సరంలో కుదిరిన పారిస్ ఒప్పందం భూతాపం పెరగకుండా కట్టడిచేయాలని తీర్మానించింది?

1) 2010 2) 2011 3) 2013 4) 2015

**4.** ఏ దేశ మిలిటరీ మాజీ నియంత హుస్సేన్ మహమ్మద్ ఎర్షాద్ (91) 2019 జులైలో మరణించారు?

1) పాకిస్థాన్ 2) ఇండోనేషియా 3) బంగ్లాదేశ్ 4) అఫ్గానిస్థాన్

**5.** కింది అంశాల్లో సరైనవి?

ఎ) చైనా స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) వృద్ధిరేటు 2019 ఏప్రిల్ - జూన్ త్రైమాసికంలో కేవలం 6.2 శాతంగా నమోదైంది.

బి) గడిచిన 27 ఏళ్లలో ఒక త్రైమాసికంలో ఇంత తక్కువ జీడీపీ వృద్ధిరేటు నమోదు కావడం చైనాలో ఇదే తొలిసారి.

సి) అమెరికా వాణిజ్య యుద్ధం, బలహీన గ్లోబల్ డిమాండ్ లాంటి అంశాలు వృద్ధిరేటు పడిపోవడానికి కారణమని చైనా నేషనల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ పేర్కొంది.

డి) 2018లో చైనా వృద్ధిరేటు 6.6 శాతంగా నమోదైంది. 2019లో 6 - 6.5 శాతం శ్రేణిలోనే వృద్ధిరేటు ఉంటుందని చైనా అంచనా.

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే 3) ఎ, బి, సి మాత్రమే 4) అన్నీ

**6.** 'ఫార్చ్యూన్ గ్లోబల్ 500 జాబితా 2019'లో అగ్రస్థానంలో నిలిచిన కంపెనీ?

1) ఎక్సాన్ మొబిల్ 2) సౌదీ ఆరామ్‌కో 3) వాల్‌మార్ట్ 4) వోక్స్‌వ్యాగన్

**సమాధానాలు:** 1-2 2-1 3-4 4-3 5-4 6-3.

## జాతీయం

**1.** దేశంలోని అన్ని ప్రైవేటు, ప్రత్యేక కేటగిరీ పాఠశాలల్లో బలహీన వర్గాలవారి పిల్లలకు ఎంత శాతం సీట్లు కేటాయించాలి?

1) 10% 2) 15% 3) 20% 4) 25%

**2.** 2030 నాటికి దేశంలోని ప్రజలందరికీ సురక్షిత నీటిని అందించాలనే లక్ష్యాన్ని ఏ సంవత్సరానికి కుదించినట్లు కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ ఇటీవల రాజ్యసభలో వెల్లడించారు?

1) 2022 2) 2024 3) 2026 4) 2028

**3.** కింది అంశాల్లో సరైనవి?

ఎ) జలవనరులను సంరక్షించి వర్షపు నీటిని ఒడిసి పట్టుకునేలా ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 2019 జులై 1న 'జల్‌శక్తి అభియాన్' పేరుతో కార్యక్రమాన్ని చేపట్టింది.

బి) రెండు దశల్లో అమలుచేయనున్న 'జల్‌శక్తి అభియాన్' తొలిదశ కింద కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వశాఖ కొన్ని మార్గదర్శకాలను జారీచేసింది.

సి) వర్షపు నీటిని ఒడిసిపట్టే ప్రక్రియపై సమర్థ పర్యవేక్షణ కోసం ఒక విభాగాన్ని ఏర్పాటుచేయాలని స్థానిక సంస్థలను కోరింది. తమ పరిధిలో కనీసం ఒక చెరువునైనా పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించింది.

డి) భూగర్భ జలాల వెలికితీత, రీచార్జి తీరును మున్సిపల్ విభాగాలు పర్యవేక్షించాలని, భవిష్యత్తులో భవన నిర్మాణ అనుమతులకు ఇంకుడు గుంతల నిర్మాణాన్ని తప్పనిసరి చేయాలని సూచించింది.

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే 3) ఎ, బి, సి మాత్రమే 4) అన్నీ

**4.** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రత్యక్ష పన్ను వసూళ్ల లక్ష్యాన్ని ప్రభుత్వం ఎంత మొత్తంగా నిర్దేశించుకుంది? (2019-20 ఆర్థిక సంవత్సరానికి తొలుత రూ. 13.78 లక్షల కోట్ల లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు. లక్ష్యం వాస్తవ దూరంగా మారడంతో తాజాగా ప్రత్యక్ష పన్ను వసూళ్ల లక్ష్యాన్ని సవరించారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే తాజా లక్ష్యం దాదాపు 17.5 శాతం ఎక్కువ. కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు సీబీడీటీ ఛైర్మన్ ప్రమోద్ మోదీ.)

1) రూ. 12.15 లక్షల కోట్లు 2) రూ. 12.35 లక్షల కోట్లు

3) రూ. 13.15 లక్షల కోట్లు 4) రూ. 13.35 లక్షల కోట్లు

**సమాధానాలు:** 1-4 2-2 3-4 4-4.

## రాష్ట్రీయం

**1.** గోదావరి నదిపై మహారాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన బాబ్లీ ప్రాజెక్టు 14 గేట్లను కేంద్ర జలసంఘం అధికారుల నేతృత్వంలో ఏ రోజున ఎత్తారు? (2012లో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం ఇదే రోజు నుంచి అక్టోబరు 28 వరకు 120 రోజుల పాటు బాబ్లీ గేట్లు తెరిచి ఉంటాయి.)

1) 2019 మే 1 2) 2019 జూన్ 1 3) 2019 జులై 1 4) 2019 ఆగస్టు 1

**2.** అంతర్జాతీయ విత్తన పరీక్ష ప్రమాణాల సంస్థ (ఇస్టా) ఉపాధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు? (ఈయన ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త. తెలంగాణ విత్తన ధ్రువీకరణ సంస్థ సంచాలకుడిగా వ్యవహరిస్తున్నారు. 2019-22 వరకు ఈ పదవిలో కొనసాగుతారు. ఈ పదవికి ఎన్నికైన తొలి భారతీయుడు ఈయనే. 1924లో ఏర్పడిన ఇస్టా ప్రధాన కార్యాలయం స్విట్జర్లాండ్‌లో ఉంది.)

1) కె. కేశవులు 2) ఎల్. రాఘవులు 3) పి. హనుమంతు 4) వి. వెంకటేశ్వర్లు

**3.** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) రెండేళ్లకోసారి అందజేసే ప్రతిష్ఠాత్మక గిడుగు రామ్మూర్తి స్మారక పురస్కారాన్ని 2019 సంవత్సరానికిగానూ ఎవరికి ప్రకటించింది?

1) తుమ్మల నరేంద్ర చౌదరి 2) కంచర్ల రవీంద్రనాథ్

3) గుమ్మడి గోపాలకృష్ణ 4) గారపాటి ఉమామహేశ్వరరావు

**4.** ఏ సంవత్సరం నాటికి ఆంధ్రప్రదేశ్‌లో జనాభా వృద్ధిరేటు సున్నాకు చేరుతుందని ఇటీవల విడుదలైన 2018-19 ఆర్థికసర్వే వెల్లడించింది? (ఇదే సంవత్సరం నాటికి తెలంగాణలో జనాభా వృద్ధిరేటు 0.21%గా ఉంటుందని ఆర్థిక సర్వే పేర్కొంది. ఈ సంవత్సరం నాటికి ఏపీ జనాభా 5.43 కోట్లకు, తెలంగాణ జనాభా 4 కోట్లకు చేరుతుందని కేంద్ర ఆర్థికసర్వే అంచనా వేసింది.)

1) 2021 2) 2031 3) 2041 4) 2051

**5.** పోలవరం ప్రాజెక్టు అథారిటీ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎవరు?

1) బీఆర్ పాండే 2) ఆర్‌కే జైన్ 3) ఎస్ఎల్ గుప్తా 4) కేటీ రాయ్

6. రాజధాని అమరావతితో పాటు మొత్తం రాజధాని ప్రాంతానికి (సీఆర్‌డీఏ) ఇంధన భద్రత ప్రణాళికను ఏ సంస్థ ప్రైస్ వాటర్ హౌస్ కూపర్స్ సంస్థతో కలిసి రూపొందించింది?

1) ఐఓసీ 2) ఓఎన్‌జీసీ 3) బీపీసీఎల్ 4) హెచ్‌పీసీఎల్

7. ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు ప్రభుత్వం పగటిపూట ఎన్ని గంటల ఉచిత విద్యుత్తు అందిస్తోంది?

1) 6 గంటలు 2) 9 గంటలు 3) 12 గంటలు 4) 15 గంటలు

**సమాధానాలు:** 1-3 2-1 3-4 4-3 5-2 6-1 7-2.

## ఇతరాలు

1. అత్యంత ప్రతిష్ఠాత్మక యునెస్కో ఇంటర్ గవర్నమెంటల్ ఓషనోగ్రఫిక్ కమిషన్ (యునెస్కో - ఐఓసీ) వైస్ ఛైర్మన్‌గా ఎవరు ఎంపికయ్యారు? (ఈయన హైదరాబాద్‌లోని భారత జాతీయ సముద్ర సమాచార సేవా కేంద్రం - ఇన్‌కాయిస్ డైరెక్టర్‌గా ఉన్నారు. 2019-21 వరకు పదవిలో కొనసాగనున్నారు. జూన్ 26 నుంచి జులై 4 వరకు పారిస్‌లో జరిగిన ఐఓసీ 30వ సదస్సులో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.)

1) డాక్టర్ నరేంద్ర గుజ్రాల్ 2) డాక్టర్ సతీష్ షెహ్నాయ్

3) డాక్టర్ సౌరభ్ కొఠారీ 4) డాక్టర్ ముకుంద్ పాటిల్

2. ప్రపంచకప్ క్రికెట్ టోర్నీలో అత్యధికంగా అయిదు శతకాలు నమోదు చేసిన తొలి క్రికెటర్‌గా ఇటీవల ఎవరు రికార్డు సృష్టించారు?

1) విరాట్ కోహ్లీ 2) రోహిత్ శర్మ 3) శిఖర్ ధావన్ 4) ఎంఎస్ ధోనీ

3. బౌద్ధ మత గురువు, ప్రస్తుత 14వ దలైలామా తన తదుపరి బౌద్ధ మత గురువు, 15వ దలైలామాగా ఎవరిని ఎంపిక చేశారు? (పశ్చిమ్ బంగాలోని డార్జిలింగ్‌కు చెందిన ఈ బాలుడు పుట్టపర్తిలోని సత్యసాయి ప్రాథమిక పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. మైసూరు సమీపంలోని బైలుకుప్పే బౌద్ధారామంలో 15 ఏళ్లపాటు శిక్షణ తీసుకున్న అనంతరం దలైలామాగా బాధ్యతలు స్వీకరిస్తాడు.)

1) దావావంగ్డి 2) అమీ అభా 3) బహాబల 4) దేబూదీప్

4. దేశంలోని 17 రైల్వే జోన్‌లలో అన్నిటికంటే ఎక్కువ ఆదాయం ఆర్జిస్తున్న జోన్‌గా ఏది రికార్డు సృష్టించింది?

1) ఉత్తర మధ్య రైల్వే 2) పశ్చిమ మధ్య రైల్వే

3) తూర్పు కోస్తా రైల్వే 4) దక్షిణ మధ్య రైల్వే

5. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఏ రోజున నిర్వహిస్తారు? (ప్రపంచ జనాభా 1987లో ఇదే రోజున 500 కోట్లకు చేరుకుందని ఐక్యరాజ్య సమితి అధ్యయనంలో తేలింది. దీంతో 1989 నుంచి ఈ రోజును ప్రపంచ జనాభా దినోత్సవంగా పాటిస్తున్నారు.)

1) జులై 1 2) జులై 11 3) జులై 21 4) జులై 31

6. వరదరాజ పెరుమాళ్ ఆలయం ఏ రాష్ట్రంలో ఉంది? (ఇక్కడి దైవం అత్తివరదర్. నలభై ఏళ్లకు ఒకసారి 48 రోజుల పాటు జరిగే అత్తివరదర్ ఉత్సవాలు జులై 1న ప్రారంభమయ్యాయి.)

1) కర్ణాటక 2) తమిళనాడు 3) కేరళ 4) గోవా

**సమాధానాలు:** 1-2 2-2 3-1 4-4 5-2 6-2.

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**